క్లుప్తంగా...

త్వరలో శిల్పారామం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్



ఉప్పల్ స్కైవాక్ వంతెన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్: త్వరలో అందుబాటులోకి శిల్పారామం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఉప్పల్ స్కైవాక్ వంతెన రానుంది. ఈ నెల 26వ తేదీన ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈ మేరకు గురువారం హెచ్‌ఎండీఏ, శిల్పారామం అధికారులతో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు అప్పారావు, డీఈ అరుణ, ఏఈ వెంకటేష్, సర్కిల్ ఈఈ నాగేందర్ బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయంలో పూజలు



షిరిడీసాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ వద్ద ఉన్న షిరిడీ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతాయాదవ్, మీనారెడ్డి, నాయకులు జగదీష్‌గౌడ్, జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



జేఏసీ వెంకన్నను సన్మానిస్తున్న టీఎన్‌జీవో నాయకులు

మల్కాజిగిరి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఉద్యమకారుడు జేఏసీ నియోజకవర్గ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన వెంకన్నను నగరంలో టీఎన్‌జీవో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేందర్‌రెడ్డి, ముజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఇఎఫ్‌కు ప్రత్యేక హోదా

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ఇఎఫ్ఐ)కు యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్ (ఇసిఒఎస్ఒసి) ప్రత్యేక సంప్రదింపుల హోదాను మంజూరు చేసింది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ హోదా ద్వారా ఇసిఒఎస్ఒసి దాని అనుబంధ సంస్థలు, మానవ హక్కుల మండలి, కొన్ని సమావేశాలు, ప్రభుత్వ సంస్థలు, సెక్రటేరియట్‌తో సంప్రదింపులు చేయడానికి ఎన్ఎస్ఇఎఫ్ఐకి అవకాశం లభిస్తుందని వివరించారు. 'ఇది వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో మన దేశం సాధించిన విజయాలకు ప్రపంచస్థాయి గుర్తింపు' అంటూ ఈ సందర్భంగా ఎన్ఎస్ఇఎఫ్ఐ చైర్మన్ కటారు రవికుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

బాధితుడికి ఆర్థికసాయం



బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న గుమ్మడి జంపాల్‌రెడ్డి

కుషాయిగూడ: కుక్కకాటుకు గురైన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ నర్సింహనగర్ కాలనీకి చెందిన రాజుబాబుకు బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థికసాయం అందజేసింది. ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి బీఎల్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు దూసరి నవీన్‌గౌడ్, జానీ, రాకేష్, కుమార్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అన్నిరంగాల్లో దూసుకెళ్తోంది





మేడిపల్లిలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మౌలాలిలో అమరవీరుల స్తూపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దూసుకెళ్తోందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మేడిపల్లిలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి.. అమలు పర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, సీపీ గోవర్ధన్‌గిరి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం మరువలేనిది..

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అమరుల త్యాగం మరువలేనిదని, సీఎం కేసీఆర్ సారథ్యంలో బంగారు తెలంగాణ సాధ్యమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మౌలాలి చౌరస్తాలో గురువారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అమరవీరుల స్థూపాన్ని ప్రారంభించారు. నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, ఎండీ ఉస్మాన్, అమీనుద్దీన్, జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, జోగు శ్రీనివాస్, ఆదినారాయణ, ఉపేందర్, సంతోష్ నాయుడు, సంతోష్‌గుప్తా, నరేష్‌కుమార్, నవీన్ యాదవ్, ఉషాశ్రీ, సత్యమూర్తి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల సేవలు మరవలేనివి..

బోడుప్పల్: అమరవీరుల సేవలు మరువలేనివని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున అమరవీరులకు సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషి, అమర వీరుల త్యాగాల వల్ల ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందన్నారు. సీడీఎంఏ నుంచి వచ్చిన ఉత్తమ ప్రజాసేవ సర్టిఫికేట్లను మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్, చీరాల నర్సింహ, పులకండ్ల హేమలతారెడ్డి, కొత్త శ్రీవిద్యగౌడ్, బొమ్మక్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వెలటకట్టలేనివి..

మల్లాపూర్: అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో అమరవీరుల స్థూపాన్ని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్‌శేఖర్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, పావనీరెడ్డి, కాప్రా డీసీ శంకర్, ఉప్పల్ అరుణకుమారి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ మేయర్‌ను సత్కరిస్తున్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



మల్లాపూర్‌లో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



చిలుకానగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు



హెచ్‌బీకాలనీ, తిరుమలనగర్‌లో శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కంటి వెలుగుతో పేదలకు మేలు



కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీవిద్యగౌడ్

బోడుప్పల్: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకున్న వారికి గురువారం 11వ డివిజన్‌లోని హేమానగర్ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యగౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోడుప్పల్‌లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమైందని, ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణిగౌడ్, ఏఎన్ఎం మంగ, పార్టీ నేతలు గడసు జగదీశ్వర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సిరిముళ్ల శ్రీనివాస్, శ్రీశైలం, రఘు, పద్మనాభన్, వెంకటస్వామి, కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్.. అదుర్స్..





బోడుప్పల్: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని ఉప్పల్ డిపో వద్ద ఏర్పాటు చేసిన గోదావరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటోంది ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు సందర్శకులతో కిటకిటలాడే ఎగ్జిబిషన్ ఆదివారం వరకు ఉంటుందని నిర్వాహకులు నారాయణ వెల్లడించారు. చేసిన ఈఫిల్ టవర్ సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. జాయింట్ వీల్, బ్రేక్‌డాన్స్, సోలంబో, డ్రాగన్ ట్రెయిన్, బోట్ రైడ్, బౌన్సర్, కొలంబస్, మెరిగోరౌండ్, జ్యూవలర్ స్టాల్స్, రెడీమేడ్ స్టాల్స్, టాయిస్ స్టాల్స్, డ్రై ఫ్రూట్స్ స్టాల్స్, షాపింగ్ మేళా, చిల్డ్రన్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, ఫుడ్‌కోర్ట్స్, కూల్‌డ్రింక్స్, జ్యూస్ స్టాల్స్ సందర్శకుల కోసం ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్ మూడు రోజుల పాటు కొనసాగుతుందని, అవకాశాన్ని నగర శివారు ప్రాంతమైన బోడుప్పల్, పీర్జాదిగూడ, ఉప్పల్, ఘట్‌కేసర్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో అభివృద్ధికంటే.. అవినీతే ఎక్కువ..

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

బోడుప్పల్: దశాబ్ది ఉత్సవాల పేరుతో సీఎం కేసీఆర్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద గురువారం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబ తప్ప ఏ ఒక్క కుటుంబం బాగుపడలేదన్నారు. గడిచిన 9 ఏళ్లలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందుతుందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, నేతలు కొత్త కిశోర్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, సుశాంత్‌గౌడ్, వెంకటేశ్‌గుప్తా, హరినాథ్‌రెడ్డి, పోగుల దిలీప్‌రెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

సుస్థిర సుపరిపాలన బీజేపీకే సాధ్యం



రామంతాపూర్‌లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గురువారం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు డివిజన్ పరిధిలోని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సుస్థిర సుపరిపాలన అందించే సత్తా బీజేపీకే ఉందని అన్నారు. బీజేపీ నేతలు కుమారస్వామి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తూ..

అల్వాల్: నేరెడ్‌మెట్ డివిజన్ బాలాజీకాలనీలో గురువారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్, జి.కె.హనుమంతరావు, ఉమామహేశ్వరి, సుధాకర్, పర్వతాలు, బాబుసింగ్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

మల్లాపూర్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని నాచారం శక్తి కేంద్రం ఇన్‌చార్జి పాతగాని గోపాల్‌గౌడ్ అన్నారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేసి అభివృద్ధిని వివరించారు. బూత్ అధ్యక్షులు వెంకట్‌నాయక్, క్రాంతి కుమార్, సురేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బిరాదర్ హనుమంత్, మోరా నర్సింహరెడ్డి, కృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

మల్కాజిగిరి: నరేంద్రమోదీ హయాంలో అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. డివిజన్ పరిధిలోని విష్ణుపురికాలనీలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. రామక్రిష్ణ, వినోద్‌యాదవ్, అభిషేక్, రవి పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



నాచారంలో బీజేపీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న గోపాల్‌గౌడ్



మల్కాజిగిరి కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

ప్రజల సొమ్ముతో బీఆర్ఎస్ ప్రచారం

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



ఆర్డీవో ఆఫీస్‌లో వినతిపత్రం అందజేస్తున్న నందికంటి శ్రీధర్

అల్వాల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజల సొమ్ముతో బీఆర్ఎస్ ప్రచారం చేసుకున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో ఆర్డీవో ఆఫీస్ నిరసన ర్యాలీని నేరెడ్‌మెట్ క్రాస్ రోడ్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి పది సంవత్సరాలైనా ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఏ పథకం ప్రారంభించినా ఆయా వర్గాలకు పూర్తి న్యాయం చేయకపోవడమే కాకుండా వారిలో వారికి తగవులు తెచ్చే పరిస్థితి తలెత్తిందన్నారు. ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి లాంటి హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అనంతరం ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, అశోక్‌రెడ్డి, గుత్తి రాంచందర్, వినోద్‌యాదవ్, సానాది శంకర్, ఉమేష్‌సింగ్, సంతోష్‌ముదిరాజ్, ప్రవీణ్, బి.కె.శ్రీనివాస్, పోల్కం వెంకటేష్, రాములు, డోలి రమేష్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలా.. బీఆర్ఎస్ ప్రచారమా..?

హబ్సిగూడ: తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తూ ప్రజాధనాన్ని పార్టీ సొంత ప్రచారాలకు వాడుకుంటోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గురువారం హబ్సిగూడ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రానున్న ఎన్నికల నేపథ్యంలో కొత్త పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి దగా చేస్తోందన్నారు. ఈ మోసపూరిత ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని, చర్యలు తీసుకోవాలని ఆయన కాప్రా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు శాంబుల శ్రీకాంత్‌గౌడ్, సంజయ్‌జైన్, పత్తికుమార్, మేడల మల్లిఖార్జున్‌గౌడ్, కాలేరు జైనవీస్, మహ్మద్ రఫీక్, సంజీవరెడ్డి, అంజయ్య, రంజిత్‌రెడ్డి, సుధాకర్‌శెట్టి, అబ్దుల్ రషీద్, ఆశు, గణేష్ నాయక్, ఖాదర్‌వలీ, ఉమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లుట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో దగా దశాబ్దికి రావణ వధ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఓల్డ్ మల్లాపూర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాన్నాల రాజు, మైనార్టీ సెల్ చైర్మన్ గౌస్‌పాషా, ఓబీసీ అధ్యక్షుడు రాముగౌడ్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



మల్లాపూర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉప్పల్: పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ– బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి విమర్శించారు. 'దశాబ్ది దాగా' పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం లూటీ చేయడం తప్ప మరొకటి కాదని ఆరోపించారు. టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్, సీనియర్ కాంగ్రెస్ నేత పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, తవిడ బోయిన గిరిబాబు, కంది శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు



ఉప్పల్ చౌరస్తాలో కాంగ్రెస్ నేతల నిరసన